కోటగిరిలో పోలియో చుక్కలు వేస్తున్న మాజీ ఎంపీపీ గంగాధర్‌దేశాయ్

మోస్రాలో పోలియో చుక్కలు వేస్తున్న జడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి

కేకే తండాలో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యసిబ్బంది

సిరికొండ మండలం రావుట్లలో..

దుబ్బలోని యూపీహెచ్‌సీలో పోలియో చుక్కలు వేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

పల్స్‌పోలియో విజయవంతం

నమస్తేతెలంగాణ యంత్రాంగం, మార్చి3: జిల్లాలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ దవాఖానలతోపాటు బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని ఐదేండ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ దవాఖానలో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, ఆర్డీవో రాజాగౌడ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో విద్య, ఆర్మూర్‌లో ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి ప్రారంభించారు.

ఏడో బెటాలియన్‌లో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యసిబ్బంది

ధర్పల్లి బస్టాండ్‌లో బస్సులో..

బోధన్‌లో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, ఆర్డీవో రాజేశ్వర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో విద్య

ఆర్మూర్‌లో ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి

ముప్కాల్‌లో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ సామ పద్మ

భీమ్‌గల్‌లో పోలియో చుక్కలను వేస్తున్న మున్సిపల్ కమిషనర్ కృష్ణమూర్తి

బోధన్ మండలం ఎరాజ్‌పల్లిలో పోలియో చుక్కలు వేస్తున్న బోధన్ జడ్పీటీసీ గిర్దవర్ లక్ష్మీ గంగారెడ్డి

రుద్రూర్ మండలం చిక్కడ్‌పల్లిలో...

రెంజల్‌లో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ రజిని, జడ్పీటీసీ విజయాసంతోష్

కల్లెడిలో పల్స్‌పోలియో చుక్కలు వేస్తున్న వైస్ ఎంపీపీ సుక్కి సుజాత సుధాకర్

సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలి

సారంగాపూర్, మార్చి 3 : సారంగాపూర్‌లో ఉన్న సహకార చక్కెర కర్మాగారం (ఎన్‌సీఎస్‌ఎఫ్)ను తెరిపించేందుకు కృషిచేయాలని కోరుతూ చెరుకు ఉత్పత్తిదారుల సంఘం నాయకులు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం కలిసి విన్నవించారు. ఫ్యాక్టరీ పరిధిలో చెరుకు పంటను పండించేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీతో పాటు సారంగాపూర్ సహకార చక్కెర ఫ్యాక్టరీని కూడా తెరిపించడానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య, చెరుకు ఉత్పత్తిదారుల సంఘం కన్వీనర్ బొడ్డు గంగారెడ్డి, నాయకులు నాగయ్య, పృథ్వీరాజ్, రాధాకిషన్‌గౌడ్, సాయిరెడ్డి, కృష్ణాగౌడ్, దేవస్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు విన్నవిస్తున్న చెరుకు ఉత్పత్తిదారుల సంఘం, ఏఐకేఎంఎస్ నాయకులు

చక్రతీర్థం నిర్వహించే ముందు స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

అనంత పద్మనాభస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సంపూర్ణం

సారంగాపూర్, మార్చి 3 : మండలంలోని మల్కాపూర్(ఏ) గ్రామంలో ఉన్న శ్రీలక్ష్మీ అనంత పద్మనాభస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఆదివారంతో సంపూర్ణమయ్యాయి. మల్కాపూర్(ఏ), లక్ష్మాపూర్ వీడీసీల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలను వారం రోజుల పాటు నిర్వహించారు. ఆదివారం పూర్ణాహుతి, చక్రతీర్థం, నాగవెల్లి, ద్వాదశ వర్ణపూజ, సప్తవర్ణ పూజలు, దేవతా ఉద్వాసన, భూత బలి, ఏకాంత సేత తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

అక్బర్‌నగర్‌లో చిరుత కలకలం

రుద్రూర్, మార్చి 3 : మండలంలోని అక్బర్ నగర్ గ్రామశివారులో చిరుత సంచరించిందన్న వార్త కలకలం సృష్టించింది. గ్రామానికి చెందిన సయ్యద్ జలాల్‌కు చెందిన మేక కళేబరం అతడి ఇంటి ఎదుట శనివారం రాత్రి లభించింది. చిరుతనే మేకను చంపి ఉంటుందని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. గ్రామ ప్రత్యేకాధికారి డాక్టర్ సంతోష్‌తోపాటు ఫారెస్ట్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని మేకను పరిశీలించారు. చిరుతనే చంపి ఉంటుందని, గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

న్యాయవాది దినేశ్ పాటిల్‌కు డైమమాండ్ ఆఫ్ ఇండియా అవార్డు

బోధన్, మార్చి 3: బోధన్ పట్టణానికి చెందిన యువ న్యాయవాది జి.దినేశ్ పాటిల్‌కు డైమండ్ ఆఫ్ ఇండియా అవార్డు లభించింది. దినేశ్ చేసిన సామాజిక సేవలకు గుర్తింపుగా గ్లోబల్ స్కాలర్ ఫౌండేషన్ ఈ అవార్డును ప్రకటించింది. వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్నవారికి మహారాష్ట్రలోని పుణేలో ఆదివారం పురస్కారాలను అందజేశారు. దినేశ్ పాటిల్ ప్రస్తుతం హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్నారు.

అవార్డును అందిస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత మిలింద్ కాంబ్లే

మూడు ఉద్యోగాలకు ఎంపిక

మాక్లూర్, మార్చి3: ఇటీవల వెలువడిన ఫలితాల్లో మూడు ఉద్యోగాలు సాధించి గ్రామంలో యువకులకు ఆదర్శంగా నిలిచాడు గుండిజిలి గ్రామానికి చెందిన పల్లెమ్మ, రాజన్న కుమారుడు సాట శేఖర్. నిరుపేద కుటుంబానికి చెందిన ఆయనను తల్లి తండ్రులు కూలీ పనులు చేసి చదివించారు. జూనియర్ టెక్చరర్, పీజీటీ, టీజీటీ ఉద్యోగాలకు ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సాట శేఖర్

భార్యను హతమార్చిన భర్త

అరెస్టు చేసిన పోలీసులు

జక్రాన్‌పల్లి, మార్చి 3 : మద్యం తాగి వచ్చిన భర్త.. భార్యతో గొడవపడి గొడ్డలితో దాడి చేసి హతమార్చిన ఘటన నూర్ సింగ్ తండాలో చోటు చేసుకున్నది. ఇందుకు సంబంధించిన వివరాలను సీఐ మల్లేశ్ ఆదివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నూర్ సింగ్ తండాకు చెందిన కేలోత్ సరితను 20 ఏండ్ల క్రితం అదే గ్రామానికి చెందిన కేలోత్ శ్రీనివాస్ అలియాస్ సుధాకర్‌కు ఇచ్చి వివాహం చేశారు. శ్రీనివాస్ తరచూ మద్యం తాగి వచ్చి సరితతో గొడవపడి ఆమెను కొట్టేవాడు. ఈనెల ఒకటో తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ఇంటికి శ్రీనివాస్.. సరితను చంపాలన్న ఉద్దేశంతో పథకం ప్రకారం గొడవ పెట్టుకొని ముఖంపై గుద్దాడు. గొడ్డలితో తలపై, ఇతర చోట్ల బలంగా దాడి చేయడంతో సరిత అక్కడికక్కడే మృతిచెందింది. మొదట అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు..

వివరాలను వెల్లడిస్తున్న సీఐ మల్లేశ్

సరిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు శ్రీనివాస్ అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా తానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. శ్రీనివాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. సమావేశంలో ఎస్సై తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎత్తిపోతల పనుల పరిశీలన

మాక్లూర్, మార్చి3: ధర్మోరా గ్రామ పంచాయతీ పరిధిలోని లక్మాపూర్ గ్రామ శివారులో నిర్మిస్తున్న బొంకన్‌పల్లి, ముల్లంగి(బీ) గ్రామాల ఎత్తిపోతల పథకం పనులను ఆదివారం జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పరిశీలించారు. పనులు వేగంగా కొనసాగించి మే నాటికి పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. వానకాలం పంటలకు లిఫ్ట్ ద్వారా సాగునీరందించి వారి కలను సాకారం చేద్దామని అన్నారు. ఆయన వెంట ఇరిగేషన్ ఏఈ ప్రవీణ్, కాంట్రాక్టర్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

పనులను పరిశీలిస్తున్న జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయానికి ఏలేటి బాల్ రెడ్డి - స్రవంతి దంపతుల కూతురు భవ్యంతి చేతుల మీదుగా రూ.1,00,111 విరాళాన్ని ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. -కమ్మర్‌పల్లి, మార్చి 3


బాల్కొండ మండలంలోని కిసాన్‌నగర్ జడ్పీ ఉన్నత పాఠశాల 1997-98 10వ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పూర్వ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. - బాల్కొండ, మార్చి 3

మాక్లూర్ మండలంలోని మదన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2003-04 టెన్త్ బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఒడ్యాట్‌పల్లిలోని ఒడ్డెటమ్మ ఆలయం వద్ద నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. - మాక్లూర్, మార్చి3

అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలి

భీమ్‌గల్,మార్చి 3: గత కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలని భీమ్‌గల్ మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలతా సురేందర్ అన్నారు. ఆదివారం కౌన్సిలర్లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి చొరవతో పట్టణంలోని వివిధ వార్డుల్లో అభివృద్ధి పనుల కోసం కేసీఆర్‌ను ఒప్పించి రూ.10కోట్ల నిధులను మంజూరు చేయించారని అన్నారు. ఆ పనులకు టెండర్లను కూడా పిలిచారన్నారు. వచ్చిన టెండర్లను ఓపెన్ చేసి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో వైస్ చైర్మన్ భగత్, కౌన్సిలర్లు మూత లత, నర్సయ్య, గంగాధర్, ప్రసాద్, తుమ్మ భూదేవి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

మేరుసంఘం ఆధ్వర్యంలో వైద్య శిబిరం

మేరుసంఘం ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

ఆర్మూర్‌టౌన్, మార్చి3: పట్టణంలోని మేరు సంఘం భవనంలో ఆదివారం మేరు సంఘం ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ఆ సంఘం అధ్యక్షుడు రవినాథ్ తెలిపారు. మేరు కులస్తులకు షుగర్, బీపీ, నరాల బలహీనత, డెంటల్ తదితర పరీక్షలు నిర్వహించి మందులను అందజేసినట్లు తెలిపారు.

మిత్రుడి కూతురు పెండ్లికి ఆర్థిక సాయం

బోధన్ రూరల్, మార్చి3: ఓ పేదింటి మిత్రుని కూతురు పెండ్లికి ఆర్థిక సాయం అందించి మిత్రులు అండగా నిలిచారు. మోస్రా ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1984-85 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో నివాసం ఉంటున్న తమ స్నేహితుడు పర్వయ్య కూతురు పెండ్లికి రూ.75 వేల నగదు, 5 వేల విలువ గల నిత్యావసర సరుకులను ఆదివారం అందజేశారు. చిన్ననాటి మిత్రులు తనను మార్చిపోకుండా వచ్చి ఆర్థిక సాయం అందించినందుకు పర్వయ్య కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థులు జాల కిషన్ ఆధ్వర్యంలో మక్క శ్రీనివాస్‌గుపా, దాసరి వెంకటేశ్, కేతావత్ బీలూసింగ్‌నాయక్, సల్ల రాజేశ్వర్‌రెడ్డి, గాండ్ల శంకర్ మిత్ర బృందం కలిసి వీటిని అందించారు.

పర్వయ్య కుటుంబానికి నగదుతో పాటు ఆర్థిక సాయం అందిస్తున్న పూర్వవిద్యార్థులు

ముగిసిన క్రీడా పోటీలు

నవీపేట,మార్చి 3: నాళేశ్వర్ రాజరాజేశ్వర ఆలయ ఆవరణలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని వీడీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలు ఆదివారం ముగిశాయి. పదిరోజుల క్రితం క్రికెట్, వాలీబాల్ క్రీడా పోటీలు ప్రారంభించారు. పోటీల్లో విన్నర్ జట్టుకు తాజా మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్ రూ. 7,777 రన్నర్‌కు జట్టుకు సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాండ్లు రూ. 6,666 ప్రైజ్ మనీని అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బాగాజీ లక్ష్మణ్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సురేశ్, స్వామి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపొందిన జట్టుకు నగదును అందజేస్తున్న నాయకులు

ఆలయానికి వాటర్ ట్యాంకుల వితరణ

నవీపేట,మార్చి 3: నాళేశ్వర్ రాజరాజేశ్వర ఆలయానికి గ్రామానికి చెందిన కోనేరు పెద్ద భీమారెడ్డి వాటర్ ట్యాంకులను ఆదివారం అందజేశారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని భక్తుల సౌకర్యార్థం తాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు నాలుగు ట్యాంకులను అందజేసినట్లు దాత తెలిపారు. కార్యక్రమంలో కోనేరు సుధాకర్, సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాండ్లు, తాజా మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్, మాజీ ఉప సర్పంచ్ బగాజీ లక్ష్మణ్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సురేశ్, స్వామి, మోహన్, నవీన్, సతీశ్, ప్రవీణ్, కృష్ణ, ప్రశాంత్, గోపి, నరేశ్, పోశెట్టి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

8న మహాశివరాత్రి జాగరణ పూజలు

సుభాష్‌నగర్, మార్చి 3 :మహాశివరాత్రి పురస్కరించుకొని ఈనెల 8న జిల్లా కేంద్రంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్ధరాత్రి లింగోద్భవ పూజలతోపాటు జాగరణకు ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. నగరంలోని నీలకంఠేశ్వరాలయంలో నిశి పూజ, జాతర, బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వేణు తెలిపారు. జాగరణ సందర్భంగా భజనలు, భక్తి గీతాల ఆలాపన కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 9న ఉదయం మహా అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు. నెహ్రూ పార్కులోని శంభునిగుడిలో శివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో రవీందర్‌గుప్తా తెలిపారు. నగరంలోని ప్రముఖ శివాలయాలను శివరాత్రికి ముస్తాబు చేస్తున్నారు.

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శ్రీకాంత్

సిరికొండ, మార్చి 3 : విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా చదవాలని ధర్పల్లి సీఐ భిక్షపతి అన్నారు. మండలంలోని సత్యశోధక్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించగా.. ధర్పల్లి సీఐతోపాటు సిరికొండ ఎస్సై రమేశ్, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశలో నేర్చుకున్న క్రమశిక్షణ, నడవడిక, అలవాట్లు జీవితంలో కొనసాగించాలని సూచించారు. పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన పౌష్టికాహారం, నిద్ర, ఆరోగ్యసూత్రాలను డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సయ్య, స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె.సాల్మన్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలయ్య పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **నల్ల చట్టాలను వెంటనే రద్దుచేయాలి-** కోటగిరి, మార్చి 3: గిట్టుబాటు ధర కోసం రైతులు ఢిల్లీలో ఉద్యమాలు చేస్తుంటే, కేంద్ర ప్రభుత్వం వారిపై దాడులు చేయడం సరికాదని సీపీఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబాస్ రాములు, కోటగిరి మండల కార్యదర్శి విఠల్‌గౌడ్ అన్నారు. కోటగిరిలో వారు ఆదివారం విలేకరులతో మాట్లాడారు. నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.
- **వైభవంగా గజానన్ ఆలయ వార్షికోత్సవం -** కోటగిరి, మార్చి 3 : పొతంగల్ మండలం కొల్లూర్‌లో ఉన్న గజానన్ ఆలయ 8వ వార్షికోత్సవం, ప్రకటన దివస్ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు గజానన్ బాబాకు అభిషేకం, ఆరతి నిర్వహించారు. భక్తులు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదానం చేశారు.
- **'గృహజ్యోతి' ప్రారంభం** వర్ని, మార్చి 3 : మండలకేంద్రంలో గృహజ్యోతి పథకాన్ని ఎంపీపీ మేక శ్రీలక్ష్మీవీర్రాజు ఆదివారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందజేయనున్నట్లు ఆమె తెలిపారు.
- **మహాసభలకు నాయకులు** -కమ్మర్‌పల్లి, మార్చి 3: ఖమ్మంలో కొనసాగుతున్న యూనిటీ మహాసభలకు ఆర్మూర్ నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఆదివారం ప్రజాపంథా సెక్రటేరియట్ సభ్యుడు వి.ప్రభాకర్ ఆధ్వర్యంలో బయల్దేరారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో ఎర్రజెండాను ఊపి బస్సులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి బి.దేవరాం, బాల్కొండ, ఆర్మూర్, జక్రాన్‌పల్లి మండలాల సంయుక్త కార్యదర్శి బి.కిషన్, నాయకులు పాల్గొన్నారు.
- **నేటి నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు** -బోధన్, మార్చి 3: పట్టణంలోని చక్రేశ్వర శివ మందిరంలో సోమవారం నుంచి ఈనెల 9వరకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. 8న మహా శివరాత్రి సందర్భంగా తెల్లవారు జామున 4 గంటల నుంచి 4.30 వరకు గర్భాలయ ధర్మ దర్శనం, రాత్రి 9 గంటలకు స్వామివారి కల్యాణం, 9న రథోత్సవం నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వాహణాధికారి రవీందర్ తెలిపారు.
- **ఉత్సవ కమిటీ నియామకం** -బోధన్, మార్చి 3: పట్టణంలోని చక్రేశ్వర శివ మందిరంలో మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణ, పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏడుగురు సభ్యులతో కూడిన ఉత్సవ కమిటీని నియమించింది. దేవాదాయశాఖ కమిషనర్ వి.అనిల్ ఉత్వర్వులు జారీచేశారు. ఈ ఉత్సవ కమిటీలో సభ్యులుగా కర్నె హనుమంత్‌రావు, గుండేటి రాములు, కటకం రమేశ్, టి.మహేశ్, సూర లింగం, మదారోళ్ల కవిత, కమల భూమేశ్ ఉన్నారు. ఈ నెల 4 నుంచి 15 వరకు ఉనికిలో ఉండే విధంగా ఈ ఉత్సవ కమిటీని నియమించినట్లు దేవాదాయశాఖ కమిషనర్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.
- **నేడు ఆలయ వార్షికోత్సవం** - బోధన్, మార్చి 3: బోధన్ పట్టణం రాకాసిపేట్‌లోని శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయ 4వ వార్షికోత్సవం సోమవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బేతి గంగారాం, కార్యదర్శి బి.సత్యానందం, కోశాధికారి కె.శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ పూజల అనంతరం భక్తులకు అన్నదానం చేస్తామని భక్తులు తరలిరావాలని వారు కోరారు.
- **త్రివేణి సంగమ క్షేత్రంలో పూజలు**- రెంజల్, మార్చి3 : కందకుర్తి త్రివేణి సంగమ క్షేత్రంలో భక్తులు ఆదివారం పుణ్యస్నానాలను ఆచరించారు. పిండి వంటలతో తయారు చేసిన నైవేద్యాన్ని తెప్పలపై ఉంచి నదిలో వదిలి మొక్కులు చెల్లించుకున్నారు. పురాతన శివాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- **నేడు 'గృహజ్యోతి' ప్రారంభం**- ఎడపల్లి, మార్చి3: మండల కేంద్రంలోని వీర హనుమాన్ ఆలయం వద్ద గృహ జ్యోతి పథకాన్ని బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి సోమవారం ప్రారంభించనున్నట్లు మండల నాయకుడు పులి శ్రీనివాస్ తెలిపారు. అర్హులైన వారికి జీరో విద్యుత్ బిల్ అందజేస్తారని తెలిపారు.

బైక్‌పై నుంచి పడి వ్యక్తి మృతి

భీమ్‌గల్, మార్చి 3: బైక్‌పై నుంచి పడి వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై హరిబాబు తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. జాగిర్యాల్‌కు చెందిన కోనపత్రి లింబాద్రి (53) తన బైక్‌పై శనివారం రాత్రి 11గంటలకు ఆర్మూర్ నుంచి తన స్వగ్రామం జాగిర్యాల్‌కు వెళ్తున్నాడు. మండలంలోని సుదర్శన నగర తండా వద్ద ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి పడి మృతి చెందాడు.

సిమెంట్ బస్తాల చోరీ

రెంజల్,మార్చి 3: పేపర్‌మిల్ ఫ్యాక్టరీ ఖాళీ స్థలంలో నిల్వ ఉంచిన సిమెంట్ బస్తాలను కూలీలు గంగులు, జగన్, దేవీదాస్ చోరీ చేసినట్లు మేనేజర్ రాజారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. పాత పేపర్‌మిల్ ఫ్యాక్టరీ స్థలంలో భవన నిర్మాణం కోసం నిల్వఉంచిన 10 సిమెంట్ బస్తాలను శనివారం రాత్రి ట్రాక్టర్‌లో తరలిస్తుండగా స్థానిక యువకులు పట్టుకొని మేనేజర్‌కు సమాచారం అందించారు. చోరీ ఘటనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మేనేజర్ తెలిపారు.